మెడికల్ సీటు ఇప్పిస్తానని..

బంజారాహిల్స్,మార్చి 1: మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ నమ్మించి రూ.10.74 లక్షల డీడీ తీసుకోవడంతో పాటు తప్పుడు బ్యాంక్ అకౌంట్ సృష్టించి డబ్బులు డ్రా చేసుకున్న వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదయింది. ఛత్తీస్‌ఘడ్ రాయ్‌పూర్ జిల్లాకు చెందిన సురేంద్ర కుమార్ చంద్రకర్ అనే వ్యాపారి కొడుకు ఆకర్ష్ నీట్ పరీక్షలు రాశాడు. అతడి మెడికల్ సీటు కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా బంజారాహిల్స్ రోడ్ నం.2లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ సమీపంలోని శ్రీ బాలాజీ కెరీర్ గైడెన్స్ పేరుతో నడుస్తున్న సంస్థ గురించి తెలిసింది. గతేడాది సెప్టెంబర్‌లో సంస్థ ప్రతినిధి రాకేష్ సైనీకి ఫోన్ చేసిన సురేంద్రకుమార్ మెడికల్ సీటు గురించి వాకబు చేశాడు. తమ సంస్థకు బిలాయ్‌లోని శ్రీ శంకరాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(ఎస్ఎస్ఎంఎస్)తో ఒప్పందం ఉందని, అక్కడ సీటు ఇప్పిస్తామని నమ్మించారు.దీంతో సంస్థ నిర్వాహకుడు రాఘవేంద్ర శర్మను కలిసిన సురేంద్రకుమార్ రూ.10.74లక్షల విలువైన డీడీని ఎస్ఎస్ఎస్ఎంఎస్ సంస్థ పేరుతో ఇచ్చారు. కాగా సురేంద్రకుమార్ కొడుకు ఆకర్ష్‌కు నీట్‌లో మంచి ర్యాంక్ రావడంతో విశాఖపట్నంలోని ఓ మెడికల్ కళాశాలలో సీటు లభించింది. దీంతో తాను ఇచ్చిన డీడీని తిరిగి ఇవ్వాలని గత ఏడాది అక్టోబర్‌లో సురేంద్ర కుమార్ కోరాడు. దీనికి అంగీకరించిన రాఘవేంద్ర శర్మ తదితరులు రాయ్‌పూర్‌లో డీడీ తిరిగి ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నిసార్లు కాల్ చేసినా స్పందించకపోవడంతో బంజారాహిల్స్‌లోని బాలాజీ కెరీర్ గైడెన్స్ సంస్థ వద్దకు వెళ్లగా ఖాళీ చేశారని తేలింది. ఎస్ఎస్ఎంఎస్ కళాశాల పేరుతో తాము ఇచ్చిన డీడీని టోలీచౌకిలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో బోగస్ అకౌంట్‌లో వేసి డ్రా చేసుకున్నట్లు గుర్తించారు. దీంతో తమను మోసం చేసేందుకు బాలాజీ కెరీర్ గైడెన్స్ సంస్థ నిర్వాహకులు రాఘవేంద్ర శర్మ, రాకేష్ సైనీ ,గిరీష్ రూపానీతో పాటు టోలీచౌకిలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ కలిసి ప్రణాళిక వేశారని,వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు సురేంద్ర కుమార్ శనివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులపై బీఎన్ఎస్ 319(2), 318(4) రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీ బ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని తన చాంబర్ లో శనివారం పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా... కలెక్టర్ మాట్లాడుతూ పది పరీక్షలకు 358 సెంటర్లలో 77,701 మంది విద్యార్థులు హాజరు కానున్నారని.. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. 28 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. ప్రశ్నపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ దృష్ట్యా ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు కలెక్టర్ సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.

సెటిల్మెంట్లు.. అంతర్గత కుమ్ములాటలు

- కమిషనరేట్‌లో కొందరు పోలీసుల తీరు..
- పద్ధతి మార్చుకోవాలంటూ సీపీ సీరియస్..
- అక్రమార్కులపై చర్యలు తప్పవంటూ హెచ్చరిక
- ఆకస్మిక తనిఖీలతో ప్రక్షాళన చేస్తామంటున్న సీపీ ఆనంద్

సిటీబ్యూరో, మార్చి 1(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న కొన్ని జోన్లు.. మరికొన్ని డివిజన్లు.. ఇంకొన్ని పోలీస్‌స్టేషన్లలో అంతర్గతంగా జరుగుతున్న అవినీతి, పోలీసుల మధ్య కుమ్ములాటలు ఆ శాఖలోనే చర్చకు దారితీస్తున్నాయి. నెలలో జుల్లో కమిషనరేట్ పరిధిలో ఒక ఏసీపీ, ఐదుగురు ఇన్స్పెక్టర్లు, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్‌పై సీపీ సీవీ ఆనంద్ శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే కేసులలో ఎవరి పరిధిలో వారు పనిచేయాల్సింది పోయి కొన్ని ప్రత్యేక , ఆర్థికపరమైన కేసుల్లో ఎవరు ఏది డీల్ చేయాలో తేల్చుకోవడంలో సీఐ,డీఐల మధ్య గొడవలు జరుగుతున్నాయి. స్పష్టంగా ఎవరు ఏం చేయాలనేది నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఈ గొడవలకు దిగుతున్నారంటూ పలు స్టేషన్లలో సీఐ, డీఐల మధ్య వివాదాలు సీపీ దృష్టికి వెళ్లాయి. మరోవైపు కొన్ని జోన్లలో ఏసీపీలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో నిర్వహణపై దృష్టి పెట్టకుండా అక్రమార్జనే లక్ష్యంగా పనిచేస్తున్నారంటూ ఫిర్యాదులున్నాయి.

అంతర్గత ప్రక్షాళన ముఖ్యం..

కమిషనరేట్‌లో కొందరు పోలీసులపై వస్తున్న ఫిర్యాదులతో సీపీ సీవీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో చాలా వరకు పోలీస్‌స్టేషన్లలో అధికారుల మధ్య ఉన్న కుమ్ములాటలు శాఖకు చెడ్డ పేరు తెచ్చేలా ఉన్నాయంటూ సీరియస్ అయ్యారు. తన వద్దకు వచ్చిన ఫిర్యాదులతో పాటు ఆయా జోన్లలో జరుగుతున్న అక్రమవ్యవహారాలపై జరుగుతున్న ప్రచారాన్ని పరిశీలిస్తున్నారు. పలు స్టేషన్లలో జరుగుతున్న వ్యవహారాలపై ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి వారి ద్వారా నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సీపీ చేతిలో అక్రమార్కుల లిస్ట్ ఆధారాలతో సహా ఉన్నాయని పోలీసు కమిషనరేట్‌లో చర్చిస్తున్నారు. కొందరు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు తమ వద్దకు వచ్చిన కేసులను పక్కదోవ పట్టించి డబ్బులు దండుకున్నట్లుగా కూడా ఆయన దృష్టికి వచ్చింది. కమిషనర్ ఆనంద్ ఈ వివాదాలన్నిటిని సీరియస్‌గా తీసుకున్నారు. కమిషనరేట్‌లో అంతర్గత ప్రక్షాళన చాలా ముఖ్యమని, ఇటువంటి అక్రమార్కులపై చర్యలు తప్పవంటూ ఆయన హెచ్చరించినట్లు తెలిసింది. పలు స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు చేసి వాటిని కూడా గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తామని సీపీ చెప్పినట్లు సమాచారం. ఇప్పటివరకు కొందరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకున్న సీపీ త్వరలోనే మరికొంతమందిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

మద్యం తయారీ పరిశ్రమ, మద్యం అమ్మకాలు జరిపే డిపోలను శనివారం పరిశీలిస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహిళా కానిస్టేబుళ్లు – సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ)

వైఎంసీపలో రాజకీయ జోక్యం వద్దు

సమావేశంలో మాట్లాడుతున్న రాజీవ్ సాగర్

ఖైరతాబాద్, మార్చి1: పేదలకు సాయం అందిస్తూ యువతను ప్రోత్సహిస్తూ, సమాజాభివృద్ధికి పాటుపడుతున్న యంగ్మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వైఎంసీఏ)లో రాజకీయ జోక్యం తగదని తెలంగాణ పుడ్స్, మహిళా, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ శాఖ మాజీ చైర్మన్. వైఎంసీఏ ప్రతినిధి మేడే రాజీవ్ సాగర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎంసీఏ సభ్యుల మధ్య చిన్న చిన్న గొడవలు ఉన్నా అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు. అభివృద్ధి పనులు చురుకుగా సాగుతుంటే కొందరు అడుగడుగునా అడ్డుకుంటున్నారన్నారు. వైఎంసీఏ ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో క్రిస్టఫర్, డేవిడ్ రాజు, సాల్మాన్, మోజెస్, ఆర్. భద్రాద్రి, శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్‌పోస్టు

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్‌పోస్టును ప్రారంభిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పణికర్

శంషాబాద్ రూరల్, మార్చి1: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఎయిర్‌పోర్టులోనే ఔట్‌పోస్టు ఏర్పాటు చేస్తున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎంఆర్ వారి సహకారంతో నూతన ఔట్‌పోస్టును ప్రారంభిస్తున్నామన్నారు. ఈ ఔట్‌పోస్టులో సీఐతో పాటు ఇద్దరు ఎస్సైలు మరో 27 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పణికర్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రాంకుమార్, శంషాబాద్ ఏసీపీ కేఎస్‌రావు,ఆర్‌జీఐ ఏఎస్ఐ కేకె.బాలరాజు, ఎయిర్‌పోర్టు సీఐ జె. బాలరాజులతో పాటు పలువురు పోలీసులు, ఎయిర్‌పోర్టు అధికారులు పాల్గొన్నారు.

ప్రేమ.. పెళ్లి అంటూ యువతిని నమ్మించి మోసం..

- ఇన్ స్టా గ్రామ్ లో మరో యువతితో ప్రేమాయణం
- యువతి పోలీసులకు ఫిర్యాదు
- మధురానగర్ పోలీసుస్టేషన్ లో కేసు నమోదు

వెంగళరావునగర్, మార్చి 1: ప్రేమించాడు.. పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించాడు. దీంతో ఆ ప్రియురాలు తన సరస్వాన్ని అతడికి అర్పించింది. ప్రియురాలికి తెలియకుండా ఇన్ స్టా గ్రామ్ లో పరిచయమైన మరో యువతితో రహస్య ప్రేమాయణం సాగించాడు. ఆన్ "లైనేసి" చాటు మాటుగా మరో యువతితో ప్రియుడు చేసే సరసాల చాటింగ్ చూసి ఖంగుతిన్న ప్రియురాలు అతడిని నిలదీసింది. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం బేగంపేట్ కు చెందిన వెంకటేష్(29) . అందమైన అమాయులకు ప్రేమ పేరుతో గాలం వేసి..పెళ్లి చేసుకుంటానంటూ నమ్మబలికాడు. తన చెల్లెలి స్నేహితురాలైన రహ్మత్ నగర్ కు చెందిన యువతి తో పరిచయం పెంచుకుని మాయ మాటలతో వలలో వేసుకున్నాడు. గతేడాది సెప్టెంబర్ లో ప్రియుడి చీకటి బాగోతం అంతా యువతికి తెలిసింది. ప్రియుడు వెంకటేష్ ను నిలదీయగా అతని స్నేహితులు పవన్, శశి ఆమెని సముదాయించారు. గత జనవరిలో ప్రియుడి ఫోన్ చూడగా.. మరో యువతికు చేసిన ఫోన్ కాల్స్, మెసేజులు, చాటింగ్స్ చూసి ఖంగుతింది. కొన్నాళ్ళు గడిచాక ఇన్ స్టా గ్రామ్ లో పరిచయమైన ఇంకో యువతి వచ్చి తనను కూడా వెంకటేష్ మోసగించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జీ స్కూల్లో ఫీజులు తగ్గించాలని ఆందోళన

హయత్ నగర్ జి స్కూల్లో అధిక ఫీజులకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న తల్లిదండ్రులు

హయత్ నగర్, మార్చి 1: హయత్ నగర్ లోని జీ స్కూల్ యాజమాన్యం అధికంగా ఫీజు వసూలు చేస్తుందని, ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఒకేసారి 30% నుంచి 50% వరకు ఫీజులు పెంచాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి వర్గాల నుంచి స్కూల్ యాజమాన్యం ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అధిక ఫీజులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఫీజుల నియంత్రణలో విఫలమయ్యారని వారు విమర్శించారు. వెంటనే ఉన్నతాధికారులు కల్పించుకొని ఫీజులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అంజిరెడ్డి, కొండల్ రెడ్డి, సురేంద్ర పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్ ఎదురుగా అగ్నిప్రమాదం

తెలంగాణ భవన్ ఎదురుగా ఖాళీ స్థలంలో మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

బంజారాహిల్స్,మార్చి 1: బంజారాహిల్స్‌లో ని తెలంగాణ భవన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో శనివారం మధ్యాహ్నం స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. కొత్తగా వేసిన రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తాచెదారంలో గుర్తు తెలియని వ్యక్తి సిగరెట్‌తాగి పారవేయడంతో మంటలు అంటుకున్నాయి. సమీపంలోని ఎండిన చెట్ల కొమ్మలు, ఆకులు అగ్నికి ఆహూతి కావడంతో బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు ఫిల్మింనగర్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వెంటనే మంటలు ఆర్పేశారు.

ఉచిత శిక్షణా తరగతులు..

సిటీబ్యూరో, మార్చ్ 1 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్న ఎలక్ట్రిషియన్స్‌తో పాటు బీటెక్, డిప్లొమా, ఐటీఐ ఎలక్ట్రికల్ చదువుకున్న అభ్యర్థుల కోసం ఎలక్ట్రికల్ రంగంలో ఆధునిక పద్ధతులు, మెళకువలపై ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి తెలిపారు. ఈ నెల 3 నుంచి 12 వరకు మింట్ కాంపౌండ్ ఆవరణలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9989892717,8185851000 నంబర్లలో సంప్రదించాలని యాదగిరి కోరారు.

ఈనెల 24 నుంచి టీడీసీఏ క్రికెట్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం(టీడీసీఏ-రూరల్), అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ జట్ల మధ్య ఈనెల 24 నుంచి అండర్-17 క్రికెట్ టోర్నీ జరుగనుంది. ఇందులో తెలంగాణ ఉమ్మడి జిల్లాల నుంచి ఎంపిక చేసిన మూడు జట్లతో పాటు అమెరికా యూత్ టీమ్ బరిలోకి దిగనుంది. టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను శనివారం గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో టోర్నీ నిర్వహిస్తున్నట్లు టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు అరుణ్, ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి, టీడీసీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెస్ చాంప్ సేన్‌గుప్తా

హైదరాబాద్, ఆట ప్రతినిధి: నిజాంపేట వీఎన్ఆర్ వీజేఐఈటీ కాలేజీ వేదికగా జరిగిన స్టాన్ స్పోర్ట్స్ అండ్ కమ్యూనిటీ కార్పొరేట్ చెస్ టోర్నీలో సేన్‌గుప్తా ప్రతీక్ చాంపియన్‌గా నిలిచాడు. శనివారంతో ముగిసిన టోర్నీలో 40 కంపెనీలకు చెందిన 100 మంది ప్లేయర్లు పోటీపడ్డారు. ఇందులో 5 పాయింట్లతో సేన్‌గుప్తా విజేతగా నిలువగా, సౌరవ్‌సుమన్(4), జగదీశ్ బాబు(4) వరుసగా రెండు, మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. ట్రోఫీ ప్రదాన కార్యక్రమంలో సందీప్, నవీన్, శ్రీరామ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాన్ని సరిదిద్దాలి..

రవీంద్రభారతి,మార్చి1: తెలంగాణ రాష్ట్రంలో పీజీ వైద్యవిద్య అడ్మిషన్లలో బీసీ విద్యార్థులకు జీవో నంబర్ 550ను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, అఖిల భారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ వంగాల ఈశ్వరయ్య అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యాసంవత్సరం కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ద్వారా చేపడుతున్న పీజీ అడ్మిషన్‌లో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలన్నారు. బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనరసింహ దృష్టికి తీసుకువెళ్లాని ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా పీజీ వైద్య సీట్ల అడ్మిషన్లలో సంపూర్ణంగా అమలు చేయపోవడం వల్ల 3వేల 300 సీట్లను రిజర్వేషన్ విద్యార్థులు కోల్పోయారని విమర్శించారు.తక్షణమే కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ కరుణాకర్‌రెడ్డిని వీసీ బాధ్యతల నుండి తప్పించి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు, డాక్టర్ విజయభాస్కర్, డా.ఎంఎస్‌గౌడ్, బండి సాయన్నగౌడ్, డాక్టర్ సురేష్, జూకంటి రవీందర్, రాచమల్ల అనిల్, ప్రవీణ్‌కుమార్, ఈడియా శ్రీనివాస్, శ్రీకాంత్‌నేత ,బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆఫీస్ మేనేజర్ నంటూ ..

వెంగళరావునగర్, మార్చి1: తాను పనిచేసే ఆఫీస్ మేనేజర్ లా నటించి.. నమ్మించి ఉద్యోగి నుంచి రూ.70 వేలకు సైబర్ నేరగాడు మోసగించిన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని యూసుఫ్‌గూడ యాదగిరినగర్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఏపీ ఏలూరు కుమ్మరివారివీధికు చెందిన బి.వంశి (35) నగరంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ యూసుఫ్‌గూడ యాదగిరినగర్ లో నివాసం ఉంటున్నారు. గత నెల 23వ తేదీన వంశి ఫోన్ కు..నీవు పనిచేసే ఆఫీసులోని మేనేజర్ కృష్ణ నంటూ వాట్సాప్ మెసేజ్ వచ్చింది. తన వాట్సాప్ నెంబర్ పని చేయకపోవడంతో మరో నెంబర్ నుంచి మెసేజ్ పెట్టినట్లు ఆ మోసగాడు నమ్మించాడు. తనకు అర్జంట్ గా రూ.70 వేలు ఫోన్ పే చేయాల్సిందిగా కోరాడు. అంతా నిజమేనని భావించిన వంశి రూ.70 వేలు ఆ మోసగాడికి ఫోన్ పే చేశాడు. ఆ తర్వాత ఆ వాట్సాప్ నెంబర్ కు ఫోన్ చేయగా..కాల్ కట్ చేస్తుండటంతో ఆరా తీయగా తాను మోసపోయినట్లు గ్రహించాడు. దాంతో బాధితుడు వంశి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జేఏసీ పేరుతో దందా!

సిటీబ్యూరో, మార్చి1 (నమస్తే తెలంగాణ): అమీన్‌పూర్ పెద్ద చెరువులో ఎఫ్‌టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరిట జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ పేరుతో పలువురు దందాలకు పాల్పడుతున్నట్లు హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ తరపున కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు రశీదులు, వాట్సప్ సందేశాలను శనివారం కొందరు బాధితులు హైడ్రా కమిషనర్‌కు చూపించారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై హైడ్రా పనిచేస్తున్న క్రమంలోనే కొందరు ఇటువంటి దందాలకు పాల్పడినట్లు తెలుస్తున్నదని, అటువంటి వారిపై కఠినచర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వారిపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని బాధితులకు సూచిస్తూ.. హైడ్రా తరపున కూడా కేసులు పెట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీటముని గిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరి పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

SPOKEN ENGLISH

★స్పోకెన్ ఇంగ్లీష్ మీ ఇంటి వద్దే లేదా ఫోన్ ద్వారా మీరు ఆశ్చర్యపోయే విధంగా చాలా సరళ విధానములో, కేవలం నెల రోజుల్లో నేర్పబడును. 7981000327. NT-331005

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); పిల్లి: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, ట్రెస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

PLOT FOR SALE

★DTCP/RERA Approved ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్లాట్స్ 15 + ఎమినిటీస్ 40 ఎకరా.. లాంచింగ్ ఆఫర్ Rs. 9,999/-, చిన్న కందుకూరు, నియర్ యాదాద్రి. కాంటాక్ట్ నెంబర్: 6304274859. NT-326649

★ఘట్‌కేసర్ @ ఔషాపూర్, AIIMS హాస్పిటల్ మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots గజం: 12,999/- రూపాయలకు కలవు. Ph: 9704695889. NT-330555

★శ్రీశైలం హైవే ప్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★Plots For Sale @ Aushapur - 1018 Sqyds And Kalyanpuri - 250, 395, 150 Sqyds Contact; 9182532428 NT-1868

★Medipally-Uppal, Hyd. 705 Sq.Yrds, Sai Nagar Colony. E/N/S facing, 3 Sides 30' Feet Road. Full LRS Paid. Bore well, Electricity, Compound wall & gate. 8686030405, 9866133363 NT-329864

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ॥ గజాల ప్లాటు నారాయణఖేడ్‌లో మామిడి, జామ, బత్తాయి మొక్కలతో EMI కలదు. Cont: 8500664291. NT-330703

LAND FOR SALE

★ఆలేరు హైవేకు 16KM, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల (మం) కొమ్మాయిపల్లి గ్రామంలో 8 ఎ॥ 30 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి